

ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

# సీఎం కేసీఆరే ప్రజలకు శ్రీరామరక్ష

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- గుట్టలో 510 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేత

యాదగిరిగుట్ట, అక్టోబర్ 8 : సీఎం కేసీఆరే ప్రజలకు శ్రీరామరక్ష అని, వారిని కంటికి రెప్పలా కాపాడే కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చేయాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం యాదగిరిగుట్టలో పట్టణానికి చెందిన 165, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 345 మంది కలిపి మొత్తం 510 మంది లబ్ధిదారులకు పట్టాలు ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అది చేస్తాం.. ఇది చేస్తామంటూ వస్తున్న కాంగ్రెస్ పార్టీతో నియోజకవర్గానికి ఒరిగేదేమీ లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చేసింది శూన్యమని, వారి మాటలు నమ్మి మోసపొవద్దని సూచించారు. 9 ఏండ్లుగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలపై గ్రామాల్లో చర్చించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు, సర్పంచ్ కర్రె వెంకటయ్య, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్లు తాళ్లపల్లి నాగరాజు, గౌలికారు అరుణ, అవుల మమత, సర్పంచులు వంటేరు సువర్ణ, మొగిలిపాక తిరుమల, తోటకూరి బీరయ్య, బైరగాని పుల్లయ్య, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, ఆండాలు, స్వాతి పాల్గొన్నారు.

### రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం

ఆత్మకూరు(ఎం) : అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుబీమా, రైతుబంధు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, దళితబంధు, ఉచిత విద్యుత్, బీసీబంధు, గృహలక్ష్మి వంటి పథకాలు దేశ చరిత్రలో నిలిచిపోయాయన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి ఆలేరులో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు బీసు చందర్‌గౌడ్, పంజాల వెంకటేశ్‌గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరె భిక్షపతి, మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోరె వెంకన్న, జిల్లా నాయకుడు భానుప్రకాశ్, కొరటికల్ సర్పంచ్ సత్తయ్యగౌడ్, ఎంపీటీసీ యాస కవిత, వెంకటేశ్వర్లు, మల్లేశం, సైదులు, శ్రీనివాస్, గణేశ్ పాల్గొన్నారు.

### జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆలేరు : యువత జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో ముస్లిం యువత కోసం గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన జిమ్‌ను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# మనసున్న సీఎం కేసీఆర్ మళ్లీ రావాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు



ఆలేరు రూరల్ : శ్రీనివాసపురంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 8 : అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా అండగా నిలువాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని పెద్దకందుకూరులో రూ.65 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ర్టాన్ని అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని, మనసున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గాన్ని ఇప్పటికే అద్భుతంగా తీర్చిదిద్దామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆర్‌అండ్‌బీ, ఎస్‌డీఎఫ్, పంచాయతీ రాజ్ నిధులు రూ.279.34 కోట్లతో నూతన బీటీ రోడ్లతోపాటు బీటీ రెన్యూవల్, అంతర్గత, సీసీ రోడ్లు పనులు పూర్తి చేశామన్నారు. అలాగే రూ.76.33 కోట్లతో కమ్యూనిటీ, పంచాయతీ భవనాలు, అశుర ఖానాలు, అదనపు తరగతి గదులు, విద్యుత్ సబ్ స్టేషన్లు, స్త్రీ శక్తి భవనాలు, పశువైద్యశాలలు నిర్మించినట్లు చెప్పారు. యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డమీది రవీందర్‌గౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ రామచంద్రం, రామాజీపేట సర్పంచ్ మొగిలిపాక తిరుమలారమేశ్, పెద్దకందుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు సీస రమేశ్, మచ్చ ముత్యాలు, గవ్వల రామస్వామి, వేముల సత్యనారాయణ, ఆరె స్వామి, గుండ్లపల్లి వెంకటేశ్, సీస నర్సింహులు, గుండ్లపల్లి రంజిత్, గుండ్లపల్లి నవనీత, రమ, మౌనిక, స్వప్న, లింగస్వామి పాల్గొన్నారు.

### పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఆలేరు రూరల్ : పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొలనుపాకలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా టంగుటూరులో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అలాగే శారాజీపేటలో పీఏసీఎస్ గోదాము, శ్రీనివాస్‌పురంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలకు సంక్షేమ పథాకలు అందిస్తున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఆయా కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, ఎంపీటీసీ జూకంటి అనూరాధ, సర్పంచ్‌లు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బక్క రాంప్రసాద్, కోటగిరి పాండరి, బండ పద్మ, వంగాల శ్రీశైలం, వడ్ల నవ్య, నాయకులు నర్సింహులు, సత్యనారాయణ, అంజయ్య, రామనర్సయ్య, మహేందర్, అనసూయ పాల్గొన్నారు.

### సహకార సంఘాల బలోపేతానికి కృషి

ఆలేరు : రాష్టంలో సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఫార్మర్ ఆగ్రో మార్ట్ భవన పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశ్, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు గవ్వల నర్సింహులు, కుళ్ల సిద్ధులు, బీసు కృష్ణంరాజు, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, రేణుక పాల్గొన్నారు.

### నేడు ప్రభుత్వ విప్ పర్యటన

బొమ్మలరామారం : రూ.2.60 కోట్ల నిధులతో మండలంలోని పక్కీర్‌గూడ, మైలారం, నాగినేనిపల్లి, చౌదర్‌పల్లి, లక్ష్మీతండా, మేడిపల్లి తదితర గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి రానున్నట్లు ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



శ్యామలకు ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

## ఆర్థిక సాయం

తుర్కపల్లి, అక్టోబర్ 8 : మండలంలోని పల్లెపహాడ్‌కు చెందిన వెల్లి బాలనర్సింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దాంతో మృతుడి భార్య వెల్లి శ్యామలతో 2005–2006 సంవత్సరంలో పదో తరగతి చదివిన తోటి స్నేహితులు శ్యామలను ఆదివారం పరామర్శించి రూ.32,500 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గంగదేవి రవి, సంగి రాజు, చీర గణేశ్, రమేశ్, ధీరావత్ నందు, చెన్నా నాయక్, వాలునాయక్, మొగులయ్య, వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహేంద్ర యువసేన కొన్‌రెడ్డిచెర్వు గ్రామ కమిటీ



కమిటీ కార్యవర్గానికి నియామక పత్రం అందజేస్తున్న మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు రాజు

రాజాపేట, అక్టోబర్ 8 : మండలంలోని కొన్‌రెడ్డిచెర్వు గ్రామ మహేంద్ర యువసేన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కర్రె కరుణాకర్, ఉపాధ్యక్షుడిగా రాకేశ్, ప్రధాన కార్యదర్శి రాకేశ్, సెక్రటరీ జనరల్‌గా ప్రశాంత్‌ను ఎన్నుకున్నట్లు యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు తెలిపారు. సర్పంచ్ చెరుకు విజయాకనకయ్య, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోకల నర్సింహులు, ఉప సర్పంచ్ పండుగ పెద్దులు, నాయకులు ఉప్పరి నరేశ్, సిరిపంగ మహేశ్, శ్రీకాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.



కరుణాకర్‌ను సన్మానిస్తున్న జాల గ్రామ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి

## పోలీస్ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

రాజాపేట, అక్టోబర్ 8 : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ రిక్రూట్‌మెంట్ ఫలితాల్లో మండలంలోని జాల గ్రామానికి చెందిన యువకుడు గుర్రాల కరుణాకర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. ఆదివారం గ్రామంలో కరుణాకర్‌ను గ్రామ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు, మాజీ సర్పంచ్ మొగిలి ఇస్తారి సన్మానించారు. ఠాకూర్ భగత్‌సింగ్, గుర్రాల బాలకనయ్య, గుర్రాల కరుణాకర్ పాల్గొన్నారు.

## రేపు ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ సెలెక్షన్స్

తుర్కపల్లి, అక్టోబర్ 8 : ఈ నెల 10న మండలంలోని వాసాలమర్రి జడ్పీహెచ్‌ఎస్‌లో సీనియర్ స్త్రీ, పురుషుల ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ సెలెక్షన్స్ నిర్వహించనున్నట్లు సెలెక్షన్స్ కమిటీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్కా నాగిరెడ్డి ఆదివారం తెలిపారు. పాల్గొనదలచిన క్రీడాకారులు ఆధార్‌కార్డు, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, సొంత కిట్టుతో రావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9440555736 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో పారిశుధ్య పనులు

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 8 : గ్రామంలోని ప్రధాన వీధుల వెంట నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని ఆత్మకూరు(ఎం) సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్ సూచించారు. ఆదివారం గ్రామంలోని ప్రధాన వీధుల వెంట ఉన్న కలుపు మొక్కలను పంచాయతీ సిబ్బంది తొలగించి శుభ్రపర్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

ERGADENDLA HARI PRASAD S/O KRISHNAIAH E, H-NO:Plot no 72, Chithra Nagar, Opp Sangam Hotel, Anmagal, Hayath nagar, Pin-code:501505, have changed my name to ERUGADINDLA HARI PRASAD S/O ERUGADINDLA KRISHNAIAH.

NLG-

PASSPORT LOST

KALLURI SRAVAN REDDY S/O KALLURI PADMA REDDY, R/o: 2-19, Iskabavigudem, Madgulapally mandal, while I travelling from Home to Madgualapally I lost my original Passport no N7593565 and file number is HY1069018247915 in Madgualapally Village Surroundings.If found please Contact: 6300 720 205

NLG-

PASSPORT LOST

GOURU RAJESH S/O GOURU VENKATESHWARLU, R/o:28-942, Vidya Nagar, Housing Board, Miryalaguda, lost my original Passport no B3744316 while I was traveling from my Home Vidya Nagar to Mro office Miryalaguda, I lost My Original Passport on the Way.If found please Contact : 9849 26 2222.

NLG-

PASSPORT LOST

SAJJALA RAVINDHAR REDDY S/O SAJJALA ABBI REDDY, R/o:6-2, Flat No 404, Durga nagar, Venkatadri Palem, while I travelling from Home Venkatardipalem to Miryalaguda I lost my original Passport no K4779379 in Venkatadripalem Vilalge Surroundings.If found please Contact 9849 339 423.

NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All